# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 17.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 132 ‖ వెల (Price) రూ.6.50


గురువారం, సూర్యోదయం: 6-10, సూర్యాస్తమయం: 5-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం తిథి: పౌర్ణమి సాయంత్రం 4-56 వరకు. నక్షత్రం: రేవతి సాయంత్రం 4-19 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-49 నుంచి ఉదయం 7-13 వరకు. రాహుకాలం: పగలు 1-28 నుంచి పగలు 2-56 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-04 నుంచి ఉదయం 10-51 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-44 నుంచి పగలు 3-31 వరకు. అమృతకాలం: పగలు 2-13 నుంచి పగలు 3-38 వరకు.

## ఈసారి మరింత చలి



అక్టోబర్-నవంబర్ మధ్యలో 'లానినా' ప్రభావం

కనిష్ఠస్థాయికి ఉష్ణోగ్రతలు

హైదరాబాద్‌లో చలితీవ్రత పెరిగే అవకాశం: ఐఎండీ

› 6


నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


# దద్దరిల్లిన అశోక్‌నగర్



మెయిన్ పరీక్ష వాయిదా వేయాలని అశోక్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న గ్రూప్-1 అభ్యర్థులు



### మళ్లీ రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు.. వందలాది మంది తరలివచ్చి నిరసన

- ప్రిలిమ్స్‌పై కేసులు పరిష్కారం కాకుండా మెయిన్ ఎలా పెడతారని ప్రశ్న
- జీవో 29ని సవరించాకే పెట్టాలని డిమాండ్.. సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు
- పెద్దసంఖ్యలో మోహరించిన పోలీసులు.. అరెస్ట్ చేసి ఠాణాలకు తరలింపు
- 'కేటీఆర్ సర్.. మీ మద్దతు కావాలి'.. సోషల్ మీడియాలో అభ్యర్థుల వేడుకోలు
- నేడు కలుస్తానని కేటీఆర్ హామీ.. అరెస్టు చేసిన వారిని విడుదలచేయాలి: హరీశ్

చిక్కడపల్లి, అక్టోబర్ 16: అశోక్‌నగర్ మరోసారి రణరంగంలా మారింది. ఈనెల 21 నుంచి జరిగే గ్రూప్-1 మెయిన్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సాయంత్రం వందలాది మంది అభ్యర్థులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ 'వీ వాంట్ జస్టిస్' అంటూ గర్జించారు. ప్రిలిమ్స్ పరీక్షల్లో దొర్లిన › 5వ పేజీలో

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గుడ్డెద్దు చేలో పడ్డట్టు పేదల మీదికి దూకుడుగా పోతున్నది. మోదీ పెద్ద నోట్లు రద్దు చేసినప్పుడు ఎలా రకరకాల కారణాలు చెప్పారో.. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే పనిచేస్తున్నది. 40, 50 ఏండ్ల కింద ప్రభుత్వమే పర్మిషన్లు ఇచ్చిన వాటిని ఇప్పుడు కూలగొడతామంటే కుదరదు.

బిల్డర్లు, బడా వ్యాపారవేత్తలను బెదిరించేందుకు, బ్లాక్ మెయిల్ చేసేందుకు, వసూళ్లు చేసేందుకే హైడ్రాను వాడుతున్నరని భావిస్తున్నం. మూసీ పేరిట కాంగ్రెస్ సర్కార్ ఏవిధంగా లూటీ చేస్తున్నదో ప్రజల దృష్టికి తీసుకుపోతం.

*- మాజీ మంత్రి కేటీఆర్*







సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద మూసీ బాధితుల భారీ ర్యాలీ

# వసూళ్ల కోసమే హైడ్రా!

## మూసీ బాధితులకు రక్షణగా బీఆర్ఎస్: కేటీఆర్

- కూల్చివేతలతో విధ్వంసం సృష్టిస్తారా?
- బిల్డర్లు, వ్యాపారుల బ్లాక్‌మెయిల్‌కే హైడ్రా
- రియల్ ఎస్టేట్‌ను దివాలా తీయించారు
- సుందరీకరణకు 1.5 లక్షల కోట్లు ఎందుకు?
- రాష్ట్రంలో ఒక్క కొత్త ప్రాజెక్టు చేపట్టిండ్రా?
- ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం దివాలాకోరు మాటలతో అప్పు కూడా పుట్టడం లేదు
- దేశ రక్షణపై రేవంత్‌కు అకస్మాత్తుగా ప్రేమ
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ) : మూసీ బాధిత ప్రజలకు భారత రాష్ట్ర సమితి పార్టీ రక్షణ కవచంలా ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. పేదలకు ఎవ్వరూ లేరని ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే ఉరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేతలతో విధ్వంసం సృష్టించాలని చూస్తున్నదని విమర్శించారు. మూసీ, హైడ్రా బాధిత ప్రాంతాల్లో త్వరలోనే బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం పర్యటిస్తుందని, అక్కడి ప్రజలకు భరోసా కల్పిస్తామని చెప్పారు. వసూళ్ల కోసమే హైడ్రాను వాడుకుంటున్నారని, బిల్డర్లు, వ్యాపారులు, డబ్బున్న వారిని బెదిరించేందుకే దాన్ని ఉపయోగిస్తున్నారని, హైడ్రా, మూసీ భయాందోళనలతో రియల్ ఎస్టేట్ రంగం దివాలా తీసిందని దుయ్యబట్టారు. మూసీ ప్రాజెక్టు అంశంపై హైదరాబాద్ నగర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. దాదాపుగా రెండు గంటల సమావేశం అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మూసీపై ఓసారి సుందరీకరణ అని, మరోసారి నల్లగొండకు నీళ్లిస్తామని, మరోసారి అసలు డీపీఆరే లేదని రకరకాలుగా మాట్లాడుతున్నారని › 2వ పేజీలో

### మీ కమీషన్ల కోసం మమ్మల్ని బలిచేస్తరా?

- మూసీ సుందరీకరణ ఎవరి ప్రయోజనాల కోసం?
- మా ఇండ్లు కూల్చేస్తే మీ ఇంటికి వచ్చి ఉంటం
- కూల్చివేతలు ఆపకుంటే పెద్దఎత్తున ఉద్యమం
- సీఎం రేవంత్‌రెడ్డిపై మూసీ మహిళల ఆగ్రహం
- సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద భారీ ర్యాలీ › 2

**హైడ్రాకు అధికారాలు కల్పిస్తూ జీవో జారీ**

# మీ స్వార్థానికి రాష్ట్రంపై అప్పులా?

- 'ట్రిపుల్ ఆర్' మార్పుతో రూ.20 వేల కోట్ల భారం
- అలైన్‌మెంట్ మార్చకుంటే కేంద్ర ప్రభుత్వమే నిధులిస్తది
- డిజైన్ మారిస్తే రుణాల భారం రాష్ట్ర ప్రజలపై పడుతది
- మార్కెట్ విలువ ప్రకారం రైతులకు డబ్బులు చెల్లించాలి
- బతుకమ్మ పండుగకు రెండు చీరలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక్క చీరైనా ఇచ్చిండా?
- చెరువుల నిండా నీళ్లుంటే 50 శాతమే చేపపిల్లలా?:హరీశ్

*వ్యక్తిగత.. స్వార్థ ప్రయోజనాలు, కాంట్రాక్టర్ల లాభం కోసం ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను మార్చి రూ.20 వేల కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రజలపై వేస్తరా? మీ లాభం కోసం 20వేల కోట్ల అప్పు చేస్తరా? ఆరు గ్యారెంటీలకు నిధుల్లేవు గానీ రోడ్డు కోసం రూ.20 వేల కోట్లు ఖర్చు పెడుతరా? ఇదేనా మార్పు అంటే?*

*రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ నిండినయ్. చెరువుల్లో పుష్కలంగా నీళ్లున్నయ్. అయినా సగం చేపపిల్లలే సరఫరా చేయాలని ఆదేశించుడేంది?*

*-హరీశ్‌రావు*



హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ): రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చడం వల్ల రాష్ట్ర ప్రజలపై రూ.20 వేల కోట్ల భారం పడుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తంచేశారు. దక్షిణ భాగం రోడ్డుకు కేంద్ర ప్రభుత్వ కన్సల్టెన్సీ సంస్థ నివేదికకు వ్యతిరకంగా అలైన్‌మెంట్ మార్చడంతో కేంద్రం నిధులు కేటాయించదని, రాష్ట్ర నిధులతోనే పనులు చేపట్టాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. ఇందుకు రూ.20 వేల కోట్లు అదనంగా ఖర్చవుతాయని, నిధులు అప్పు తెచ్చి పెడితే భారమంతా ప్రజలపైనే పడుతుందని చెప్పారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియా ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. సీఎం అనుచరులు, ముఖ్యుల ప్రయోజనాల కోసం ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చారని విమర్శించారు. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగం 158 కిలోమీటర్లకు బీఆర్ఎస్ హయాంలోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని, భూసేకరణ › 3వ పేజీలో



ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా

## బాలకిష్టారెడ్డి

వైస్ చైర్మన్‌గా పురుషోత్తం

మహిళా వర్సిటీ, బాసర ట్రిపుల్ ఐటీ ఇన్‌చార్జి వీసీలుగా సూర్య, గోవర్ధన్ › 10

## ఉద్యోగుల డీఏ 3% పెంపు

జూలై 1 నుంచి అమలు › 7

కేంద్ర క్యాబినెట్ ఆమోదం

## నేడు భారీ వర్షాలు

ఏడు ఉమ్మడి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ › 6


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 68 | 126 | 215 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 148 | 244 |

Conditions Apply

Issued in the interest of consumers


# పదేండ్లలో 1,000కి పైగా సర్జరీలు

## కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సల్లో నిమ్స్ అరుదైన రికార్డు





- కేసీఆర్ సర్కార్ హయాంలోనే 971 ఆపరేషన్లు
- దేశ ప్రభుత్వ వైద్యరంగ చరిత్రలోనే ప్రత్యేకస్థానం
- ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చిన కేసీఆర్ ప్రభుత్వం
- పేదలకు రూపాయి ఖర్చు లేకుండా శస్త్రచికిత్స
- 1989 నుంచి నిమ్స్‌లో కిడ్నీ మార్పిడి సర్జరీలు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్16 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరంలోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) మరో అరుదైన రికార్డును సొంతం చేసుకున్నది. దశాబ్దకాలంలో 1,000కి పైగా కిడ్నీ మార్పిడులు నిర్వహించి ప్రత్యేకతను చాటుకున్నది. ఒకప్పుడు నిరుపేద రోగులకు అందని ద్రాక్షగా ఉన్న అవయవ మార్పిడి శస్త్ర చికిత్సలను కేసీఆర్ సర్కార్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి తేవడంతో నిరుపేదలకు పైసా ఖర్చు లేకుండా అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు అందుతున్నాయి. ఈ క్రమంలోనే 2014లో కేసీఆర్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తరువాత కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు అనూహ్యంగా పెరిగాయి. కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వేలాది మంది నిరుపేద రోగులకు పునర్జన్మ ప్రసాదిస్తున్నది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పాలనలో 971 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరిగినట్టు నిమ్స్ యూరాలజీ విభాగం వెల్లడించింది. దేశ చరిత్రలోనే ప్రభుత్వ వైద్య రంగంలో ఎక్కడా లేని విధంగా ఒకే సెంటర్‌లో ఇంత పెద్ద సంఖ్యలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు జరగడం ఇదే రికార్డు అని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ రాహుల్ దేవరాజ్ తెలిపారు. 2024 జనవరి నుంచి అక్టోబర్ 10 వరకు అంటే దాదాపు 10 నెలల కాలంలోనే 101 కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా › 6వ పేజీలో



వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న ధర్మసాగర్ మండల పాత కాంగ్రెస్ నేతలు

# కడియం శ్రీహరిపై కాంగ్రెస్ క్యాడర్ ఫైర్

- స్టేషన్‌ఘన్‌పూర్‌లో వలస నేతపై అసలు కాంగ్రెస్ ఆగ్రహం
- శ్రీహరికి వ్యతిరేకంగా జాతీయ రహదారిపై రాస్తారోకో
- దిష్టిబొమ్మ దహనానికి యత్నం.. అడ్డుకున్న పోలీసులు
- ఇందిరమ్మ కమిటీల ఎంపికపై భగ్గుమన్న పాత క్యాడర్

వరంగల్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వైఖరిపై పాత కాంగ్రెస్ క్యాడర్ భగ్గుమన్నది. ఇందిరమ్మ కమిటీల ఎంపికపై అసంతృప్త జ్వాలలు రగులుకున్నాయి. తొలి నుంచి పాత, కొత్త కాంగ్రెస్ క్యాడర్ నడుమ పొడచూపిన విభేదాలు బుధవారం ఒక్కసారిగా రోడ్డెక్కాయి. ఊరూరా ఇందిరమ్మ కమిటీల్లో తమకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏకంగా పాతకాంగ్రెస్ క్యాడర్ › 6వ పేజీలో

# నిర్మాణ రంగం సత్తెనాశ్

- అనుమతులున్న భవనాలనూ కూలుస్తున్నారు
- హైడ్రాతో నిద్ర కరువైంది.. పెట్టుబడులొస్తలేవు
- 30 ఏండ్లలో ఎన్నడూ ఈ పరిస్థితి లేదు
- ఇలాగే కొనసాగితే ఆత్మహత్యలు తప్పవు
- మంత్రుల వద్ద రియల్టీ ప్రతినిధుల ఆవేదన



హైదరాబాద్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ): 'రాష్ట్రంలో నిర్మాణ రంగం సత్తెనాశ్ అయ్యింది. కొన్ని నెలలుగా ఇండ్లు కొనేవారు లేరు. వ్యాపారం మొత్తం దెబ్బతిన్నది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ వంటి చట్టబద్ధమైన సంస్థల అనుమతులతో కట్టిన నిర్మాణాలను కూడా హైడ్రా పేరుతో కూలగొట్టించారు. ఒకప్పుడు లేక్‌ఫ్రంట్ ప్రాజెక్టులకు డిమాండ్ ఉండేది. లేక్‌ఫ్రంట్ ప్రాజెక్టులకు గతంలో అడ్వాన్స్‌లు ఇచ్చిన వారు ఇప్పుడు వెనక్కి తీసుకుంటున్నారు. దేశంలో హైదరాబాద్ › 2వ పేజీలో

### ప్రాణాలు తీసిన అతివేగం

# ఏడుగురు మృతి

- రోడ్డుపై గుంతల్లోపడి అదుపుతప్పిన కారు
- అదేవేగంతో వాగులోకి దూసుకెళ్లిన వాహనం
- డ్రైవర్ తప్పు అందరూ అక్కడికక్కడే దుర్మరణం
- మెదక్ జిల్లా ఉసిరికపల్లిలో ఘటన › 10
- 5లక్షల చొప్పు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి: హరీశ్



ప్రమాదంలో వాగులోపడి నుజ్జునుజ్జయిన కారు

### 'ఓటుకు నోటు' విచారణకు

# రేవంత్ గైర్హాజరు

- నిరసన వ్యక్తం చేసిన మత్తయ్య
- వచ్చే నెల 14కు విచారణ వాయిదా
- ముఖ్యమంత్రి రేవంత్‌కు జైలు ఖాయం
- బీఆర్ఎస్ నాయకుడు సతీశ్‌రెడ్డి › 6



### ఐఏఎస్‌లకు హైకోర్టులోనూ

# దక్కని ఊరట

- సొంత రాష్ట్రంలో విధుల్లో చేరాలన్న ధర్మాసనం
- ఐదుగురు ఐఏఎస్‌లను రిలీవ్ చేసిన తెలంగాణ
- వారి బాధ్యతలు ఇతర ఐఏఎస్‌లకు అప్పగింత › 6
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తికి బాధ్యతలు
- ఏపీ, తెలంగాణ నుంచి ఐఏఎస్ అధికారుల రిలీవ్